విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

గ్రావెల్ కొండలను మాయం చేస్తున్న మంత్రి అమర్నాథ్

- జమాదులపాలెంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తవ్వకాలు
- చంద్రబాబు నాయుడుకి జగదీష్ ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - **అనకాపల్లి :** జిల్లాలో గనుల శాఖ అధికారులు మంత్రి గుడివాడ అమర్నాథ్ కు తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం ఆయన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును కలసి అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ చేస్తున్న అవినీతి, అక్రమాలపై వివరించారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారాయుడు కోడిగుడ్డు మంత్రి, ఆయన అనుచరులు చెప్పింది చేయడం పట్ల ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ నిర్వహణకు అవసరమైన నియమ నిబంధనలను పక్కన పెట్టి వైసిపి నాయకులు ప్రకృతి సంపదను తరలించక పోతే గనుల శాఖ అధికారులు అవేమీ పట్టించుకోకుండా ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. అనకాపల్లి మండలంలో మంత్రి అనుచరులతో క్వారీ అనుమతులు లేకుండా అడ్డదారిలో కోట్లాది రూపాయల ప్రకృతి సంపదను తరలిస్తున్నా అధికారులు అవేమీ పట్టనట్టు వ్యవ హరించడం సరికాదన్నారు. అనకాపల్లి, కసింకోట మండలాల్లో మంత్రి గుడివాడ అమర్నాథ్ అనుచరులతో రేయింబవళ్లు కొండలను ధ్వంసం చేసి తరలించకపోతున్నారని ఆరోపించారు. జిల్లాలో అక్రమంగా రాయిని తరలించకపోతున్న మైన్స్ విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రకృతి సంపదను, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎప్పటికప్పుడు క్వారీలను పర్యవేక్షించాల్సిన అధికారులు ఎందుకు అక్రమ రవాణాను అరికట్టలేక పోతున్నారని ప్రశ్నించారు. కసింకోట మండలం, జమాదులపాలెం గ్రామంలో బయ్యవరం సర్వే నెంబర్ 780లో 3.870 హెక్టార్లలో అనుమతి తీసుకొని నిబంధ నలకు విరుద్ధంగా రోజుకి వందలాది భారీ వాహనాల్లో గ్రావెల్ తవ్వకాలు జరుగుతు న్నప్పటికీ గనుల శాఖ అధికారులు కానీ రెవెన్యూ శాఖ అధికారులు కానీ ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ కొండను తవ్వి రైతులకు కేటాయించిన స్థలాలను కబ్జా చేస్తున్నారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అనుచరుడి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అక్రమ గ్రావెల్ క్వారీపై అధికారులు పర్యవేక్షణ లేకపోవటం అన్యాయమన్నారు. అనుమతులు ఒకరివి నిర్వహణ ఇంకొకరిది అయినా అధికారులు పట్టించుకోలేదని ప్రశ్నించారు.

సైబర్ క్రైమ్, దిశా యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర **- నక్కపల్లి :** శనివారం జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు స్థానిక ఎస్.శిరిషా, నర్సీపట్నం డివిజన్ క్రైమ్ స్పాట్ ఇన్‌చార్జి కె.శ్రీనివాసరావు మండలంలో నక్కపల్లి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం, కాగిత రామకృష్ణ జీడిపిక్కల ఫ్యాక్టరీలో సైబర్ క్రైమ్, నేర స్థల తదితరు అంశాలపై అవాగహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఎస్ఐ శిరిషా అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ సైబర్ క్రైమ్, దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, నేర స్థల పరిరక్షణ, దిశా యాప్ ఉపయాగం, ఇవ్‌టీజింగ్, మైనర్ డ్రైవింగ్, మహిళ చట్టాలు, 100, 112 టోల్ ఫ్రీ నెంబర్లపై ప్రతి ఒక్కరు అవాగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు చేసుకొని వారు తప్పని సరిగా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల యొక్క సమాచారాన్ని ఎప్పటికప్పడు పోలీసు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ కె.సువర్ణ, కాగిత జీడిపిక్క ఫ్యాక్టరీ మేనేజర్ వాసు, క్రైమ్ స్పాట్ సిబ్బంది భరత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రంలో రాజ్మా విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - పెదబయలు : మండలంలో అడుగులపుట్టు రైతు భరోసా కేంద్రంలో శనివారం ఎంపీపీ వరహాలమ్మ గిరి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం సబ్సిడీ రాజ్మా విత్తనాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 90 శాతం రాయితీ పైన రాజ్మా విత్తనం పంచాయతీలో ఉన్న అన్ని గ్రామ రైతులకు 300 కింటల విత్తనాలు పంపిణీ చేసమన్నారు, అడుగులు పుట్టు పంచాయితీ పరిధిలోగల గ్రామాలు పుటురు కిలుములు అడుగులపుట్టు రైతులు విత్తనాలు పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు .ప్రభుత్వం రాయితీ పైన అందించిన 300 క్వింటాళ్ల రాజ్మా విత్తనం సచివాలయం వారీ 16 సచివాలయం లకు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా సచివాలయం గ్రామంలో గ్రామ ప్రజా ప్రతినిధులు మహిళ పోలీస్ సమక్షం లో పంపిణీ చేయబడుతుందని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో 90 శాతం రాయితీ పైన అందించే విత్తనం ను ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయకుండా ప్రతి గింజ వినియోగించు కోవాలని.. దీని కోసం ప్రభుత్వం 90 శాతం విత్తన ధర రైతు పక్షాన విత్తన తయారీ సంస్థ కు చెల్లిస్తుంది అని తెలియజేశారు.విత్తనం తో పాటు విత్తన కుల్లు తెగులు రాకుండా ట్రైకో డర్మా విరిడి అనే విత్తన శుద్ధి మందు కూడా 50 శాతం రాయితీ పైన ప్రతీ విత్తన సంచి తో అందజేస్తామని చెప్పారు..విత్తన శుద్ధి చేసే విధానం కూడా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు చేసి చూపించడం జరిగింది. ప్రతీ సచివాలయంలో అందరూ వ్యవసాయ సహాయకులు విత్తన శుద్ధి చేసే విధానం రైతు లకు తెలియ చేసి విత్తన పంపిణీ చెయ్యాలని ఆదేశించారు.పెద్దలు తెలుపు రాజ్మా, గిరిజన ప్రాంతాల్లో పండే బస్తురు పిక్కలు,పొడవు కందులు కూడా రాయితీ పైన వచ్చేలా చూడాలని వ్యవసాయ అధికారి నీ కోరారు. గ్రామ పెద్దలు కోరిన విధంగా నివేదిక ఉన్నత అధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వరలక్ష్మి ఎంపీటీసీ పాంగి సోనీ స్థానిక జడ్పిటిసి కూడా బొంజుబాబు వైస్ ఎంపీపీ రాజబాబు వైకాపా నాయకులు గంపరాయి సూరయ్య కృష్ణారావు సన్యాసి దొర గంపరాయి అజయ్ మండల వ్యవసాయ సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటరీలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్య కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - **విశాఖ :** సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన మత్స్య కార్మికుడు మామిడిపల్లి అప్పన్న కుటుం బాన్ని ఆదుకోవాలని విశాఖ పట్నం ఫిషింగ్ హార్బర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కూడా వజ్రం, పాత్రపల్లి చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫిషింగ్ హార్బర్ నుంచి ఈ నెల 21 న ఉదయం నాలుగు గంటలకి బోట్ నెంబర్ 374లో మామిడిపల్లి అప్పన్న తో పాటు సుమారు ఏడుగురు మత్స్య కార్మికులు చేపల వేటకి వెళ్ళారు. మామిడిపల్లి అప్పన్న వేట చేస్తూ ప్రమాదవశాత్తు సముద్రంలో జారిపడి గల్లంతయ్యాడు. దీంతో బోటులోని మిగతా కార్మికులు అప్పన్న కుటుంబ సభ్యులకీ, యూనియన్ నాయకులకీ సమాచారం ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్ లో ఉన్న మెరైన్ పోలీస్ స్టేషన్ కి మామిడిపల్లి అప్పన్న భార్య మామిడిపల్లి తోటమ్మ, విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కూడా వజ్రం, పాత్రపల్లి చంద్రశేఖర్‌లు సమాచారం ఇచ్చి, గాలింపు చర్యలు చేపట్టి, సురక్షితంగా ప్రాణాలతో తీసుకురావాలని కోరారు. ఫిషరీస్ జేడీని కలిసి గల్లంతైన మత్స్య కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, ఒక వేళ మరణిస్తే అతని కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మికుడి భార్య మామిడిపల్లి తోటమ్మ, కుటుంబ సభ్యులు, యూనియన్ సహాయ కార్యదర్శి నాగభూషణరావు, డాల్ఫిన్ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసుపల్లి జానకిరామ్, యూనియన్ ప్రతినిధులు, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

విశాఖ జిల్లా అప్సా నూతన కార్యవర్గం

విశాలాంధ్ర బ్యూరో **- విశాఖపట్నం :** అప్సా, జిప్సా సభ్యులుతో కలిసి అప్సా విశాఖ పట్నం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను ప్రకటించుటకు కంచరపాలెం గిరీష్ శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రైవేట్ పాఠశాలల యజమానులతో ఇది వరకే ఎన్నుకోబడిన జిల్లా అప్సా అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా జె. సోమశేఖర్, పి.భాస్కర రావు, యమ్. శ్రీను ల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లోఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ యొక్క బాధ్యతలను తెలియజేస్తూ ప్రైవేట్ స్కూల్స్ మనుగడ మరియు అభివృద్ధి కొరకు అప్సా విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ నిర్వర్తించవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమము చివరిలో ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రెటరీ, భాస్కర్ రావు, ట్రెజరర్ ఎం శ్రీను ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎం రామకృష్ణ, పి. మురళీకృష్ణ, అదనపు కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, ఆర్గనైజషన్ కార్యదర్శులు డివి శ్రీనివాసరావు, కే తారకేశ్వరరావు , సహాయ కార్యదర్శులు బి శ్రీనివాస్, ఎస్ మురళీధర్ , జాయింట్ ట్రెజరర్ గా జె రమేష్ నాయుడు ఎన్నిక కాగా, లీగల్ అడ్వైజర్ లగా జి జనార్దన్ రావు, బి అజయ్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఏ వాసుదేవరావు, కె వి ఎస్ ఎన్ మూర్తి, బి శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ ఘనంగా సత్కరించారు.

మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండపై మహిళల నిరసన

విశాలాంధ్ర - **మల్కాపురం :** మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మహిళలకు రక్షణ కల్పించాలంటూ మల్కాపురంలోని నవజ్యోతి పరస్పర సహాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ మరియు సమావేశం జరిగాయి. ర్యాలీని నవజ్యోతి మాక్స్ డైరెక్టర్ సిస్టర్ సంగీత ప్రారంభించి మాట్లాడుతూ- మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించడం అమానుషమైన విషయము అని, నాగరిక సమాజం దీనిని ఖండించాలని అన్నారు. మనిషికి మనిషికి మధ్య మానవత్వం ఉండాలని కుల మతాలు కాదని అన్నారు. మణిపూర్ లోని మహిళలకు సంఘీభావంగా ఈ ర్యాలీని సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ .పి. ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- మణిపూర్లో కుకీలకు, మైథిలకు మధ్య జరుగుతున్న పోరాటం దేశాన్ని అనైక్యతకు గురి చేస్తోందని అన్నారు. ఎక్కడ మారణహోమం జరిగినా, చివరకు బలయ్యేది మహిళలే అని, ఈ పరిస్థితి మారాలని అన్నారు. మహిళల హక్కులే మానవ హక్కులనీ, మహిళలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. సమావేశంలో సీనియర్ యానిమేటర్ వెంకటలక్ష్మి, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయ దేవి ప్రసంగించారు. కార్యక్రమంలో యానిమేటర్స్ మేరీ, సుశీల, విజయ, హేమలత, తులసి తదితరులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ర్యాలీ నవ జ్యోతి మ్యాక్స్ నుండి హాస్పిటల్ వరకు కొనసాగింది.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర **- పాయకరావుపేట :** కాకినాడ జిల్లా తుని నుండి అద్దరిపేట వరకు అనకాపల్లి జిల్లా శ్రీరాంపురం మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మండలంలోని శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ తుని ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. సుమారు 25 నుంచి 30 గ్రామాల ప్రజలు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు, పలు వ్యాపారాలు చేసుకునేందుకు నిత్యం రాకపోకలు చేస్తుంటారని తెలిపారు. రాకపోకలు చేసుకునేందుకు బస్సు సౌకర్యం లేక నిత్యం ఆటోలు ఎక్కుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఆ ప్రాంతాన్ని సర్వే చేసి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు గారా కృష్ణ ప్రసాద్ తెలిపారు.

నవేద హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర **- భీమిలి :** నవేద హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఈరోజు వేములవలస బిసి కోలనీలో ఉచిత ఫుల్ బాడీ హెల్త్ చెకప్ క్యాంపు మొదటి రోజు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ వైఎస్సార్‌సీపీ నాయకులు కోరాడ అప్పలస్వామి నాయుడు ప్రారంభించి అనంతరం ఇటువంటి ఉచిత హెల్త్ క్యాంప్ ల వల్ల ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన వస్తుందని, బయట చెకప్ చేసుకుంటే ఐదువేల రూపాయలు అవుతుంది అలాంటి హెల్త్ చెకప్ ప్రజలకు ఉచితంగా చేస్తున్న నవేద కంపెనీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ , ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న ఇటువంటి ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్స్ నవీన్ కుమార్, ప్రియ, జి.కల్యాణి, వాలంటీర్ కోరాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు. ఉచిత పరీక్షలు చేసిన తర్వాత మందులు అవసరమైన మందులు పంపిణీ చేశారు.

ప్లానింగ్ కార్యదర్శులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో **- విశాఖపట్నం :** జీవీఎంసీ పరిధిలో సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని జోనల్ కమిషనర్ విజయలక్ష్మి కోరారు. శనివారం జోన్3 కార్యాలయంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సభనం శాస్త్రి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ విధులు పై సచివాలయ వార్డు ప్రణాళికా కార్యదర్శులు తో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు. ఎన్నికల విధులతో పాటు నగర ప్రణాళిక విభాగంలో పారదర్శకంగా సేవలు అందించాలని రీ సర్వే లో భాగంగా కార్యదర్శులకి అందరికి టాబ్‌లు మంజూరు చేయడం జరిగిందని టిపిఓ తేజ, టిపిఎస్ అనిత తెలియజేశారు.

బదిలీలపై సిఫార్సులు మొదలు... ?

విశాలాంధ్ర - సింహచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహలక్ష్మీనృసింహ స్వామివారి అలయంలో ప్రస్తుతం అంతర్గత బదిలీలపై సిఫార్సులు మొదలయ్యాయని సిబ్బంది గుస గుస లాడుకుంటున్నారు. ముఖ్యంగా శాస్వత సిబ్బందిని అడపా దడపా, ఔట్ సార్సింగ్(పొరుగు సేవలు), సెక్యూరిటీ విభాగాల్లో అధికంతా వారు అక్కడ లేకుంటే దేవునికి జరగాల్సిన సేవలు ఎమైపోవాలని కొందరు, వివిఐపి, విఐపిల ప్రోటోకాల వారు తప్పా ఇంకొకరికి సాధ్యం కాదంటూ ఈఓ, ఏ.ఈ.ఓ లకు ఫోన్ ద్వారా సిఫార్సులు వస్తున్నట్లు చెవులు కొంత మంది సిబ్బంది చెవులు ఊదుకుంటున్నారు. ఇటీవల కొన్ని అంతర్గత బదీలీలు జరిగాయి. అక్టోబర్ 20వ తేది తరువాత జరుగుబోయే మరికొన్ని అంతర్గత బదిలీలపై ఇప్పటి నుండి సిఫార్సులు మొదలయ్యాయని వినికిడి. ఇక అసలు విషయానికి వద్దాం అదే ఆలయం.. సీటు కూడా ఒకటే..ఇంకేముంది. భక్తుల బాగోగులు పక్కనబెట్టి అందిన కాడికి దోచుకోవడం. కాంట్రాక్టర్లతో మిలాఖత్.. కొనుగోళ్లలో అవకతవకలు.. దర్శనాల పేరుతో సొమ్ము సొంత ఖజానాకు మళ్లింపు..ఇలా ఒకటేమిటి అనేక రూపాల్లో ఆలయ ఉద్యోగులు అడ్డగోలుగా ఆదాయం ఆర్జిస్తున్నారని భక్తులు అంటున్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో విధులు నిర్వహించే నాలుగో తరగతి ఉద్యోగి నుంచి సహాయ కార్యనిర్వహణాధికారి వరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి రొటేషన్ విధానంలో సీట్లు మార్చాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మూడు నెలల క్రితం ఉత్తర్వులను జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక విధుల నిర్వహణ కోసం తీసుకునే ఔటు సోర్సింగ్ ఉద్యోగులను అదే విభాగంలోని మరో సీటుకు మార్చాలంటూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇదే సమయంలో ఇంజనీరింగ్, లీగల్, అకౌంట్స్, లీజుల వ్యవహారాలు చూసే వారికి మినహాయింపులు ఇచ్చారు. రాష్ట్రంలోని ఆలయాల్లో విచ్చలవిడి అవినీతి, అక్రమాలపై ప్రభుత్వ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇటీవల ఏసీబీ, విజిలెన్స్ విభాగాలకు ఆయా ఆలయాల్లో చోటు చేసుకుంటున్న అవినీతిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగుల తీరు ప్రభుత్వ పెద్దలను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. భక్తులతో ముడిపడిన సున్నిత అంశాలు కావడంతో ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించిన ప్రభుత్వం దేవదాయశాఖ ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రొటేషన్ విధానంలో సీట్లు మార్పుపై ఆదేశాలు వెలువడ ్నట్లు దేవదాయశాఖ వర్గాలు చెపుతున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలతో పాటు 6(ఎ) ఆలయాల్లో ఉద్యోగులను ప్రతి మూడు నెలలకోసారి రొటేషన్ విధానంలో సీట్లు మార్చా లంటూ దేవదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు ఉన్నాయి. విధులు నిర్వహించే సహాయ కార్యనిర్వహణాధికారులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు, కంప్యూటర్ ఆపరేటర్లు, నాలుగో తరగతి ఉద్యోగులతో పాటు శానిటేషన్, ఔట్ సోర్సింగ్(పొరుగు సేవలు), సెక్యూరిటీ విభాగాల్లో విధులు నిర్వహించే వారిని కూడా మార్చాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి పాఠకులకు విదితమె. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో పలు కీలక విభాగాలు పర్యవేక్షించే ఓ సూపరింటెండెంట్ ఆస్తులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున అక్రమాస్తులను గుర్తించారు. గతంలో ద్వారకా తిరుమల ఆలయంలో విధులు నిర్వహించే సమయంలో కూడా ఇతనిపై పలు ఆరోపణలు ఉన్నాయి. ఇదే తరహాలో ప్రతి ఆలయంలోనూ కొందరు చక్రం తిప్పుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వీరు ఎప్పుడూ కీలక స్థానాల్లోనే విధులు నిర్వహిస్తుంటారు. వీరికి అధికారులు మొదలు రాజకీయ నేతల వరకు అండదండలు ఉన్నాయి. గతంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో నిర్వహించిన విజిలెన్స్ తనిఖీల్లో ఉద్యోగులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడటం వెలుగు చూసింది. ఈ క్రమంలోనే వీరిని వేర్వేరు ఆలయాలకు బదిలీ చేశారు. మూడు నెలలు కూడా తిరగకుండానే తిరిగి ఇక్కడికి పోస్టింగ్ తెచ్చుకోవడమే కాకుండా పాత స్థానాల్లోనే విధుల నిర్వహణ చేపట్టారు. ఒక్క ప్రధాన ఆలయాల్లోనే కాకుండా రూ.కోట్ల ఆదాయం వచ్చే ఆలయాల్లో వీరు ఇదే తరహా దందాలు నిర్వహిస్తున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా ఉన్నతస్థాయిలో చర్యలు శూన్యమేనని చెప్పొచ్చని భక్తులు అంటున్నారు.

96వ వార్డులో రూ.2.06 కోట్లతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గ పరిధిలో గల జీవిఎంసి 96 వ వార్డులో సుమారు 2 కోట్ల 6 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్య క్రమాలకు స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, స్థానిక కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావులు శంఖుస్థాన చేసారు. శనివారం ఉదయం వార్డులో పర్యటించిన నేతలు పలు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంఖుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్, మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ నగరాన్ని అన్నివిదాలా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి వైసిపి ఇంఛార్జి అజయ్ రాజ్, వార్డ్ అధ్యక్షులు దాడి ఉమ మహేష్, పార్టీ నాయకులు గోర్లె రామునాయుడు, భగవాన్ జయరామ్, జోనల్ కమిషనర్, శరగడం నర్సింహ మూర్తి , దొగ్గ గౌతమ్, లెక్కల రమేష్, కిల్లి అప్పారావు, లాలం అప్పలనాయుడు, అల్లం అప్పారావు, బంగారు నాయుడు, రొంగలి శంకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ



విశాలాంధ్ర **- గొలుగొండ :** దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసైనికులకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా భరోసా ఇస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. గొలుగొండలో శనివారం జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనం కోసం మేమున్నాం అనే ధైర్యం నింపుతూ ఎన్నో ప్రజా సమస్యలపై గళమెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుల్లో నడుస్తూ ఆశయాల ప్రయాణాన్ని సాగిస్తున్న తన సైన్యం ఎలాంటి ఆపత్కాలంలో ఇబ్బందులు పడకూడదని ఎంతో నిబద్ధతతో పార్టీ భావజాల వ్యాప్తికి, పార్టీ కార్యక్రమాలలో పాల్గంటూ పార్టీ కొరకు అనుక్షణం శ్రమించే పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి వారి యోగ క్షేమాలు కాంక్షించి జనసేనాని చేపట్టిన మహా సంకల్పం ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం అన్నారు. నిరంతరం పార్టీ కొరకు శ్రమించే కార్యకర్తలకు 5 లక్షల భీమా సౌకర్యం అందించేలా ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. సభ్యత్వం తీసుకొనే వారు నామమాత్రంగా కొద్దిపాటి రుసుంను వారి వ్యక్తిగత బాధ్యతగా భావించి 500 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5లక్షల భీమా కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఏదైనా ప్రమాదం జరిగితే రూ.50 వేలు ప్రమాద భీమాతో పాటు ప్రపంచంలో ఎక్కడైనా వైద్య సేవలు అందుకునే వెసులుబాటుతో పాటు ఆరోగ్య భీమా అందిస్తారన్నారు. కావున జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, వాసం వెంకటేష్ పాల్గొన్నారు.

మదర్ థెరిసా అందరికి ఆదర్శం

విశాలాంధ్ర - కె. కోటపాడు : కారుణ్యంతో ప్రపంచాన్ని జయించవచ్చన్న మదర్ థెరీసా అమృత వాక్కులను అందరం ఆదర్శంగా తీసుకోవాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ముర్రు ముత్యాల నాయుడు అన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరీసా114వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక అయ్యన్న విద్యాసంస్థల ప్రాంగణంలో ఆ మహనీయురాలు విగ్రహానికి అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీంతో కలిసి ఆయన పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ కారుణ్య స్వభావం ఉన్నవాళ్లే స్వార్థరహితంగా సేవ చేయగలరని,ఎందరికో అలాంటి సేవలు చేసిన మానవతామూర్తి మదర్ థెరీసా అన్నారు.వేరే దేశంలో పుట్టి మన భారత దేశానికి వచ్చి సేవలు అందించి, సేవచేయడానికి సరిహద్దులు లేవని చాటిన స్ఫూర్తి దాత మదర్ థెరీసా అన్నారు. ఆమె జీవన కాలంలో సగానికి పైగా జీవితాన్ని మన దేశప్రజల సేవకోసమే అంకితం చేశారని ప్రొఫెసర్ ముత్యాలనాయుడు అన్నారు. డాక్టరు ఖాశీం మాట్లాడుతూ ప్రపంచంలో మదర్ థెరీసాను ఎక్కువ గౌరవించింది మన భారత జాతీయులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మీడియట్, నర్సింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేత్రదానంలో భాగ స్వాములు కావాలి

విశాలాంధ్ర - పరవాడ : నేత్రదానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీహెచ్ సీ వైద్యాధికారి రంజిత్ పిలుపు నిచ్చారు. అనకాపల్లి జిల్లా అందత్వ నివారణ సంస్థ వైద్యాధికారులు రమణ కుమార్, ఆర్.వెంకట్రావు, ఆప్తాల్మిక్ ల ఆధ్వర్యంలో పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నేత్ర దాన పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రంజిత్ మాట్లాడుతూ మానవునికి కంటి చూపు చాలా ముఖ్యమైనదన్నారు. పౌష్టికాహారం లోపం, ఇన్ఫెక్షన్లు, కెమికల్ బర్న్, పుట్టుకతో వచ్చే లోపాలు, గాయాల కారణంగా కంటిచూపు పోగొట్టుకున్న వారికి నేత్రదానం చాలా అవసరమన్నారు. మనిషి మరణాంతరం ఆరు గంటల లోపు కంటిలోని కార్నియా తీసి అమర్చటాన్నే నేత్రదానం అంటారన్నారు. నేత్రదానం అన్ని దానాల్లోకెల్లా చాలా గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేత్రదానం చేయాలనుకున్న వారు ఐబ్యాంకు ఎల్వీ ప్రసాద్ విశాఖపట్నం వారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, సిహెచ్ ఓఎంఎస్ఎస్ సాయిరాం, పీహెచ్ఎన్ జానకిరామన్ యుడిసి ఆనంద్ కుమార్, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, హెచ్.వి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింహచలం టు గుణుపూర్‌కు ఆర్టీసీ బస్ సౌకర్యం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ప్రయాణీకుల, భక్తుల సౌకర్యార్థం సింహాచలం నుండి గుణుపూర్ కు బస్సు సౌకర్యాన్ని కల్పించామని సింహాచలం డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. 507655 సర్వీస్ నెంబరు గల బస్సు సింహచలం, మర్రిపాలెం, కంచర పాలెం, రైల్వే న్యూ కాలనీ, ద్వారకా స్సు స్టేషన్ మీదుగా గుణుపూర్ వెళ్ళుటకు ప్రతీ రోజు సింహాచలం లో మధ్యాహ్నం 12:30 ని. లకు బయలుదేరి తిరిగి ద్వారకా బస్సు స్టేషన్ లో మధ్యాహ్నం 13:30 ని. లకు బయలుదేరి గుణుపూర్ కు రాత్రి 07:30 గం. లకు చేరుకుంటుంది. సింహాచలేశుని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం ఈ సర్వీస్ గుణుపూర్ లో తెల్లవారి 04:00 గం. లకు బయలుదేరి ఉదయం 10:40 ని. లకు సింహాచలం చేరును. ఈ సర్వీస్ కు ఆన్ లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా కలదు. గుణుపూర్ వెళ్ళుటకు 27286 సర్వీస్ నెంబర్ తో అదేవిధంగ సించచలం వచ్చుటకు 27287 సర్వీస్ నెంబర్ తో క్రింద తెలిపిన రూట్ లో ప్రయాణించును. సింహాచలం, మర్రిపాలెం, కంచరపాలెం, ద్వారకా బస్సు స్టేషన్, విజయనగరం, ఉత్తరావల్లి, రాజాం, పాలకొండ, కొత్తూరు, బలద మీదుగా గుణుపూర్ వెళ్తుందని ఆయన తెలిపారు. కనుక ప్రయాణీకులు, భక్తులు ఈ సౌకర్యంను వినియోగించుకోవలసిందన్నారు.

లంపి చర్మ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించాలి



విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండలంలో పశువులకు లంపి చర్మ వ్యాధి సోకకుండా, ముందస్తుగా లంపి చర్మ వ్యాధి నిరోధక టీకాలు విస్తృతంగా వెయ్యడం జరుగుతుంది. అని పశువైద్యాధికారి సాగర్ గణేష్ తెలిపారు. గ్రామాలలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సచివాలయ పశుసంవర్ధక సహాయకులద్వారా వ్యాధిబారినపడిన పశువులకు చికిత్స చెయ్యడం జరుగుతుంది అన్నారు. దీనిలో భాగంగా కొత్తూరు పంచాయతీ , కొత్తూరు గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధిబారిన పడిన పశువులకు చికిత్స చేయడమైనది ఈ పశు వైద్య శిబిరంలో 124 పశువులకులకు లంపి చర్మ వ్యాధి నిరోధక టీకాలు వెయ్యడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ జ్ఞానేశ్వర్రావు మాట్లాడుతూ గ్రామాలలో పశువులకు సోకే పశువ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలి, అని వీటిలక్షణాలు గ్రహించి పశువులకు సకాలంలో వైద్యం అందిస్తే, వ్యాధులనుంచి పశువులను రక్షించవచ్చునని, పశువులు అనారోగ్యానికి గురైతే తక్షణమే సచివాలయ పశుసంవర్ధక సహాకులకు తెలియజేయాలని వివిధ అంశములపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సుడిగాలి పర్యటన



విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో శనివారం నాడు 25 మంది సభ్యులతో కూడిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సుడిగాల పర్యటన చేశారు అందులో భాగంగా ముందుగా సొంత్యము గ్రామ పంచాయతీ పరిధిలో రామ్ సాగర్ అమృత సరోవర్ చెరువును పరిశీలించి సుమారు కిలోమీటర్ వరకు 400 మొక్కలు నాటారు , అనంతరం స్థానిక రైతులు పండించిన పంటను పరిశీలించి తగు సలహాలు చేసారు, ట్యాంకులను పరిశీలించి తదుపరి గ్రామ ప్రజలతో చర్చించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చందక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జగ్గు రాజుపాలెం వద్ద భూములు రీ సర్వేకు సంబంధించి సర్వే డ్రోన్స్, పరికరాలు, ల్యాండింగ్ స్కెచ్ లు, ఎగ్జిబిషన్ లో ఉన్న పరికరాలను పరిశీలించారు. పిఎన్‌జి ఎస్‌వై రోడ్లును పరిశీలించారు. రైతులకు వ్యవసాయం రుణాలు, వివిధ పథకాలు గురించి రైతులకు వివరించారు. ఈ పరిశీలనలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 25 మంది సభ్యులతో పాటు ఏడి సర్వే కే సూర్యారావు, ఎస్ ఈ బిఎస్ రవీంద్ర, పిడి డి డబ్ల్యు ఎమ్ ఎ సందీప్, భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి,మండల పరిపాలన అధికారి అడపాలవరాజు, తాహసిల్దార్ లోకవరపు రామారావు, వైకాపా నాయకులు, అధికారులు, రిసర్వే సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్ల గుట్టురట్టు

అశోక్ లైలాండ్ వ్యాన్ సీజ్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం

విశాలాంధ్ర - చింతపల్లి : పక్క (ఒరిస్సా) రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా దారకొండ, గూడెం కొత్త వీధి, చింతపల్లి, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మీదుగా విజయవాడ కి అక్రమంగా తరలిస్తున్న 901 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందని చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. గూడెం కొత్త వీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ తో కలిసి శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన ముందస్తు గంజాయి ఉన్నట్లు అశోక్ లేలాండ్ వ్యాన్ గుర్తించడం జరిగిందన్నారు. దానికి సంబంధించి కర్రీ అప్పన్న (25,) శెట్టి రాంబాబు (40), శెట్టి చిన్నబ్బాయి (53,) కొర్ర నారాయణ (21) లను అదుపులోకి తీసుకోవడం జరిగిదని ఆ నలుగురు వ్యక్తుల నుంచి నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వ్యాన్ సీజ్ చేయడంతో పాటు నలుగురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ గంజాయి సాగు జరగటం లేదని ఒరిస్సా రాష్ట్రంలోనే గంజాయి సాగు తో పాటు క్రయవిక్రయాలు చేయడం, రవాణా అల్లూరి జిల్లా మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించడానికి అనువైన ప్రదేశాలు ఉండడంతో అక్రమార్కులు ఇటు నుంచి తరలిస్తున్నారన్నారు. ఈ ఆపరేషన్‌లో చురుకుగా పాల్గొని చాక చక్యంగా వ్యవహరించి నలుగురు వ్యక్తులను పట్టుకోవడంతోపాటు 901 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న గూడెం కొత్త వీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్సై రామకృష్ణ లతోపాటు జీకే వీధి హెడ్ కానిస్టేబుల్ టి వాసు బాబు, పోలీస్ సిబ్బంది జి సత్యనారాయణ, పి మోహన్, యస్ శ్రీను, ఎస్ సి హెచ్ పడాల్, ఎన్ బాల ప్రసాద్ లను అభినందించి ఏ ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎస్సై అప్పల సూరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవకులకు ఘన సత్కారాలు

విశాలాంధ్ర - ఆనందపురం : టిఎస్ఆర్, కళ్యాణ మండపం వెల్లంకిలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో విశ్వ మాత, నోబుల్ గ్రహీత. మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిథులుగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ జాతీయ అంబేద్కర్ చైర్ పర్సన్.జాన్ స్టీఫెన్, అతిథులుగా. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగరాజు, డిప్యూటీ తాసిల్దార్, కె. శ్రీనివాసరావు (సివిల్ సప్లై) డాక్టర్ నవీన్ కుమార్, లాప్రోస్కోపీ సర్జన్. అవంతి ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కోనా ప్రకాష్ విచ్చేశారు. మదర్ తెరిసా ఆమె సేవలను అతిథులు ఘనంగా కొనియాడారు. ముఖ్య అతిథులు చేతుల మీదుగా సత్కార గ్రహీతలు ఉత్తమ జర్నలిస్ట్ డబ్బీరు విజయ్ కుమార్, ఉత్తమ సామాజిక సేవకుడిగా కొట్యాడ సత్యమూర్తికి, ఉత్తమ గ్రామీణ వైద్యులు సీనియర్ వైద్యులు బొచ్చు. శ్రీనివాసరావు, ఉత్తమ విద్యార్థిని, మండల హైస్కూల్ ఫస్ట్ వచ్చిన. చిరంజీవిని,లంక మధుప్రియలకు అతిథుల చేతుల మీదుగా సత్కారాలు చేశారు. ఈ సభకు జంగం జోషి జోనల్ అధ్యక్షుడు సభాధ్యక్షులుగా నడిపిపించారు, సంఘ గౌరవ అధ్యక్షులు మమ్మల్ని తిరుపతిరావు మాట్లాడుతూ, ఈ వైద్యుల సంఘం నేటికీ 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది, వేములవలసనే గ్రామంలో 2007లో, 14 మందితో ప్రారంభించిన ఈ వైద్యుల సంఘం నేడు 2000 మందితో ఉత్తరాంధ్రలో ప్రథమ స్థానంలో నిలిచిన గొప్ప సంఘముగా పేరు తెచ్చు కుందని, అందుకు కృషి చేసిన జంగం జోషిని పలువురు సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడగల నారాయణరావు, జోనల్ కోశాధికారి పచ్చపులుసు కనక రావు ,రామకోటేశ్వర రావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, మహిళ నాయకులు విజయ లక్ష్మి, రేవతి, స్థానిక మండల సభ్యులు ఈశ్వరరావు, గొట్టుముక్కల రఘు, వినోద్ కుమార్ మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : మండలంలో గల మారుమూల బూసి పుట్టు పంచాయతీ కేంద్ర గ్రామంలో శనివారము వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం అందుతున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల వద్ద వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బుసిపుట్టు గ్రామ ప్రజలతో మల్లికార్జున రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవాడికి అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆయన ప్రజలతో అన్నారు, ఇప్పటివరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకుండా అర్హులై ఉంటే సచి వాలయాలకు వెళ్లి సరి చేసుకోవాలన్నారు లేనియెడల తమ దృష్టికి తీసుకొని వస్తే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందిస్తు న్నటు వంటి అమ్మ ఒడి, ఆసరా చేయూత,రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాలకు పరిణయం చేసి ప్రజలకు వివరించాలని పార్టీ ముఖ్య నాయకులకు మల్లికార్జునరావు సూచించారు. ఇలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి సర్వేలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎవరి మాయ మాటలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పని చేస్తుందని ప్రతి ఒక ముఖ్య నాయకులు ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైసిపి నేతలు కే నాగేశ్వరరావు వి మంగలన్న సర్పంచ్ పోరం అధ్యక్షుడు సుజన కోట సర్పంచ్ వి,రమేష్ మండల కన్వీనర్ వి,కొండలరావు, జగన్నాథం, వార్డు మెంబర్ సూరిబాబు మినరావ్ పాల్గొన్నారు.

తండ్రిని చంపిన తనయుడు

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీలోని లంకపల్లి గ్రామంలో పోడియం లక్ష్మ య్య (40)ను పెద్ద కుమారుడైన అర్జున్ హత్య చేశాడు. ఇంటి పనులు చేసుకోకుండా బయట పనులు చూసుకుంటూ జులాయిగా తిరుగు తున్న కుమారుని మందలి ంచడంతో తరచూ గొడవలు పడు తుండేవారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కొడు కును తండ్రి వ్యవసాయ పనులు చూసు కోవాలని గొడవ పడటంతో కొడుకు అర్జున్ తండ్రి లక్ష్మయ్య ను కర్రతో తలపై కొట్టడంతో మృతి చెందాడు. ఈ విషయమై చింతూరు ఎస్ఐ శ్రీనివాస్ రావు ఏసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలిపారు.

ఎట్టకేలకు మైనరు బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో రెండు సంవత్సరాల పోలీసుల కఠోర దర్యాప్తు ఎట్టకేలకు ఫలించింది. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సుబ్బరాజు కేసు వివరాలు వెల్లడించారు. మండలంలో తగరంపూడి గ్రామం నకు చెందిన ఒక మైనర్ బాలికను అస్సాం రాష్ట్రం గౌహత సిటీకి చెందిన ఏలుసూరి ప్రసాద్ బాబు (లక్కీ)28 సంవత్సరములు అను వ్యక్తి ప్రేమ పేరుతో తేదీ 2021 జూలై 13న రాత్రి సమయములో తీసుకుని వెళ్లిపోయినట్లు తన తండ్రి అయిన నడిగట్ల శ్రీను ఇచ్చిన రిపోర్టు ఆధారంగా అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ నందు అదే ఏడాది జూలై 15న సెక్షన్ 363 ఐపిసి ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసులో గత రెండు సంవత్సరాలు కాలముగా పలు కోణాలలో అనేక రకాలైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఈనెల 25న అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. రవికుమార్, అనకాపల్లి రూరల్ కానిస్టేబుల్ పి. నరేంద్ర కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న హెడ్ కానిస్టేబుల్ ఎస్. వి. రామకృష్ణ లు భువనేశ్వర్ లో ఉన్న ముద్దాయి ఏలుసూరి ప్రసాద్ బాబును అరెస్టు చేసి, బాధితురాలైన బాలికను సంరక్షించి. అనకాపల్లికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ముద్దాయి అయిన ఏలు సూరి ప్రసాద్ బాబును ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం అనకాపల్లి 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు వచ్చినట్లు తెలిపారు.

పశువైద్యశాలల మరమ్మతులకు వినతి

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలో గల బొర్రా పినకోట పశు వైద్యశాలల భవనాలు అధ్వానంగా ఉన్నాయని పశువైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సాగరి గణేశ్వరరావు తెలిపారు ఆయా గ్రామాల్లో పశుసంపద అధికంగా ఉండటం వ్యాధులు ముసిరే సమయం కావడంతో వైద్యం అంది ంచేందుకు భవనాలు సరిగా లేని కారణంగా ఇబ్బందులకు గురవుతు న్నామని వీటికి మరమ్మత్తులు చేయాలని ఎంపీపీ నేలవేణి జడ్పిటిసి గంగరాజులకు శనివారం వినతిపత్రం అందించారు తక్షణమే వాటికి మరమ్మత్తులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ మేరకు వారిని కోరారు.

సర్వసభ్య సమావేశాన్ని అధికారులు ప్రాధాన్యతగా తీసుకోవాలి

విశాలాంధ్ర - అనంతగిరి : ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు సమస్యలపై చర్చ చేసేటటువంటి సర్వసభ్య సమావేశాన్ని మండల స్థాయి అధికారులు ప్రాధాన్యతగా తీసుకోవాలని ఎంపీపీ శెట్టి నీలవేణి సూచించారు .ఆమె అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 10వ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొంతమంది అధికారులు గైర్హాజరవడం వారి స్థానంలో క్షేత్రస్థాయి సిబ్బందిని పంపడం పై సమావేశంలో చర్చ జరిగింది. ప్రతిసారి చెబుతున్నప్పటికీ అధికారులు మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి కుంటి సాకులు చెబుతూ గైర్హాజరు అవడం సరికాదని సభ్యులు అభిప్రాయ పడ్డారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్కు నివేదిక పంపాలని ఎంపీడీవోకు సూచించారు .90 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే కొన్నిచోట్ల అధికంగా వసూలు చేస్తున్నారని సభ్యులు సమావేశంలో ఆరోపించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని శాఖల్లో జరుగుతున్న కార్యక లాపాలను స్థానిక ప్రజాప్రతినిధులకు ఎప్పటి కప్పుడు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. పిడుగుపాటుకు పశువుల మృతి చెందుతున్న వాటికి బీమా రావడంలో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ప్రతి ఒక్కరికి బీమా వచ్చేలా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు. విద్యాశాఖలో భవనాల అసంపూర్తిగా ఉండడాన్ని ప్రశ్నించారు. బురుగు, చిమిడివలస గ్రామాలకు పాఠశాల భవనాలు లేవని సభ్యులు సమావేశంలో చర్చించారు. గతంలో జరిగిన నాడు నేడు పనుల్లోలోటు పాట్లు ఉన్నాయని పేర్కొన్నారు. మొదటి విడత నాడు, నేడు పనులు జరిగిన పాఠశాలలో మూడో విడుదల నిర్వహణ పనులకు నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ఎటి దబ్ల్యూ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దీసరి గంగరాజు ఎంపీడీవో ఏవివి కుమార్, వైస్ ఎంపీపీలు బాడం శకుంతల, దూరు జయవర్ధని ఎంపీటీసీ సభ్యులు జయశ్రీ తవిటీ నాయుడు, అశోక్, రత్నకుమారి, తమ్మన్న, మితుల, అరుణ, వెంకటలక్ష్మి, శ్రావణి , కోఆప్షన్ సభ్యులు షేక్ మదీనా సర్పంచులు పాగి అప్పారావు, రాములమ్మ పెంటమ్మ, సింహాద్రి, సోమెల రూతు పాల్గొన్నారు.

వైకాపా అల్లూరి జిల్లా కార్యదర్శిగా గుణబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా అల్లూరి జిల్లా కార్యదర్శిగా పాంగి గుణబాబు నియమితులయ్యారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ అధిష్టానం ప్రకటించిన జిల్లా కార్యవర్గ నూతన కమిటీ లో ఆయనకు చోటు కల్పిస్తూ ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 మందితో కూడిన జిల్లా కమిటీ లో తనకు చోటు దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి, పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో జిల్లా కమిటీలో తనకు చోటు కల్పించినందుకు ముందుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వర్తించి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

పాత్రికేయులపై భౌతిక దాడులకు తెగబడడం దుర్మార్గం
చింతపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఆనంద రాజు (గాంధీ)

విశాలాంధ్ర - చింతపల్లి : ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికి తీసి అటు పాలకులకు, ఇటు అధికారులకు వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టు లపై దాడులకు తెగబడడం మంచి విధానం కాదని చింతపల్లి పాత్రికేయుడు వై.ఆనందరాజు(గాంధీ) అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అటు ప్రభుత్వాలు గానీ, ఇటు యాజమాన్యాలు గానీ కనీస వేతన సదుపాయం కల్పించనప్పటికీ తెలిసో తెలియకో తాము ఎంచుకున్న వృత్తికి న్యాయం చేయాలన్న తపనతో, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడుతు న్నప్పటికి పాత్రికేయులు ఆ ఇబ్బం దులను మనసులోనే దిగమింగి పైకి మాత్రం గంభీరంగా మసలుతు న్నామన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పేరొందిన ఈ జర్నలిజంలో ప్రజా శ్రేయస్సే ముఖ్య ఉద్దేశంగా పని చేస్తున్నామన్నారు. నిజాలను నిర్భయంగా రాసే పాత్రికేయుల పట్ల కొంత మంది భౌతిక దాడులకు పాల్పడడం దుర్మార్గ మన్నారు. ఈ మధ్య కాలంలో ఉమ్మడి విశాఖ జిల్లా పెందుర్తి విశాలాంధ్ర పాత్రికేయుడు పల్లి వెంకటరమణ పై అక్కడి సర్పంచ్ కుమారుడు భౌతిక దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇటువంటి చర్యలను ప్రభుత్వాలు, యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు ముక్త కంఠంతో ఖండించాలని, అదే క్రమంలో పాత్రికేయుల రక్షణకు పటిష్టమైన చట్టాలు, హక్కులు కల్పించాలని, పల్లి వెంకటరమణ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

పీఎంజే జ్యువెల్లర్స్ కొత్త స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రముఖ ఆభరణాల సంస్థ పీఎంజే జ్యువెల్లరీ నగరంలోని సిరిపురం జంక్షన్ లో ఏర్పాటు చేసిన తమ కొత్త స్టోర్ ను శనివారం ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆగస్టు 26 నుంచి ఆగస్టు 31 వరకు (ఆరు రోజుల పాటు) ఈ స్టోర్ లో ఓ పెద్ద వెడ్డింగ్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పీఎంజే జ్యువెలర్స్ స్టేట్ హెడ్ హైదర్ అలీ, పీఎంజే జ్యువెలర్స్ వైజాగ్ హెడ్ ఆనంద్ జిలగమ్ చెప్పారు. ఇది దక్షిణ భారతదేశంలో పీఎంజే జ్యువెల్లరీకి చెందిన 29వ స్టోర్ అన్నారు. పెళ్లిళ్లు, పండగలు వంటి శుభకార్యాలతో పాటు అన్ని రకాల కార్యక్రమాల కోసం వివిధ డిజైన్లలో ఉన్న బంగారు ఆభరణాలను ఈ స్టోర్ లో ఏర్పాటు చేసామన్నారు. నాణ్యమైన బంగారు ఆభరణాలతో పాటు డైమండ్, పోకా, జెమ్ స్టోన్ వంటి ఆభరణాలు కూడా ఈ స్టోర్ లో లభించనున్నాయని తెలిపారు.

అమ్మ వారి సేవలు నిలిపివేత

విశాలాంధ్ర - దేవీపట్నం : గోదావరి నదిలో వరద నీరు ఇంకా ఆలయంలో నిల్వ ఉన్న కారణంగా అమ్మ ఆలయం మూసి ఉన్న కారణంగా భక్తులెవ్వరూ దర్శనానికి అమ్మ వారి ఆలయానికి రావొద్దని ఆలయ కార్యనిర్వాహాధికారి జి వి లక్ష్మీ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు .వరదనీరు తీసిన తర్వాత ఆలయ తలుపులు ఎప్పుడు తెరిచేది ప్రకటిస్తామని అప్పటి వరకు భక్తులెవ్వరు ఆలయ ప్రాంగణం దరిదాపులకు రావొద్దని పేర్కొన్నారు. అదే విధంగా దేవీపట్నం పోలీస్ అధికారులు కూడా ఆలయం వద్ద 144 సెక్షన్ విధించారు. ఎవ్వరూ గోదావరి నదీ పరివాహక ప్రాంతానికి రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు .

వరద బాధిత కుటుంబాలకు వితరణ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ వారి సహకారంతో వరద బాధిత కుటుంబాలకు శనివారం నిత్యవసరకులు పంపిణీ చేశారు. స్థానిక ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ అధినేత శ్రీ వి గాంధీ బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలలో ఎప్పుడూ కూడా ముందుండి ఇక్కడి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఈ సంవత్సరం గోదావరి శబరి నదుల వరదల కారణంగా ఇండ్లు మునిగిన వారికి డ్రై రేషన్ కిట్స్ పంపిణీ చేశామని ధర్మాతాళ్లగుడెం గ్రామము 159 కుటుంబాలకు, చొక్కనపలి నందు 234 కుటుంబాలకు, కలుత్తునూరు గ్రామంలో 94 కుటుంబాలకు డ్రై రేషన్ అందించుట జరిగినది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రాజ్ కుమార్, కోఆర్డినేటర్ టి.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, ఏ.ఎస్.డి. ఎస్. సిబ్బంది శ్రీ రవి, శ్రీమతి నాగమణి, జ్యోతి, సౌజన్య, పూజిత, హరి పాల్గొన్నారు.

చంద్రయాన్-3 లాంచింగ్‌ను ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించిన ట్వింకెల్ విద్యానికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : చంద్రయాన్-3 లాంచింగ్ కార్యక్రమం ను ట్వింకిల్ విద్యానికేతన్ నందు విద్యార్థులు, ఉపాధ్యాయు రాళ్ళు వీక్షించారు. చంద్రయాన్-3 ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి షెడ్యూల్ ప్రకారం 2023 జూలై 14 న మధ్యాహ్నం 2:35 గంటలకు ఎల్‌విఎమ్3-ఎమ్4 రాకెట్లో అంతరిక్షం లోకి పంపించారు. చంద్రుడిపైకి వెళ్లే పథంలో అంతరిక్ష నౌకను అనుకున్న కక్ష్యలో చేర్చారు. భూమి, చంద్రుని మధ్య దూరం దాదాపు 3,84,400 కిలో మీటర్లు దూరం ఉంటుంది అని ప్రిన్సిపాల్ మేడమ్ శాంతి అన్నారు. అదేవిదంగా 23 అనగా ఈ రోజు 6.10 నిమిషాలకు చంద్రునిపై బాబు చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయు రాళ్ళు పాల్గొన్నారు.

రాజ్మా విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - హుకుంపేట : గిరి రైతులకు రాజ్మా విత్తనాలను స్థానిక సర్పంచ్ ధనసాని, సత్యవతి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద స్థానిక సచివాల సిబ్బందితో కలి సి గిరి రైతులకు 90 శాతం సబ్సిడీపై రాజ్మా విత్తనాలను అందజేశారు. విత్తనాలను 250 రూపాయలకు మాత్ర మే అందజేశారు. రైతులు వీటి ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి సాధించే విధంగా వ్యవసాయం చేసుకోవాలని ఆమె సూచించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి సకాలంలో విత్తనాలు ఎరువులును పంపిణీ చేస్తుందని ఆమె అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విత్తనా లు,ఎరువుల కోసం రోజులు తరబడి లైన్లో నిల్చునే పరిస్థితి రైతులకు ఉం డేదని ఆమె తెలపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తర్వాత విత్తనాలు, ఎరువుల కొరత అనేది లేకుండా చెసారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెం ట్ జ్యోతి, హార్టిక ల్చర్ అసిస్టెంట్ కృష్ణ, స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయ కులు మురళి, చినేశ్వర్ రావు, పోతురాజు, సచివా లయ సిబ్బంది, గృహసారథులు, వాలంటీర్స్, గ్రామ వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్‌లో ఏ.పి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని లక్ష్మీపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ.పి. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు హెచ్.ఎం.వెంకట జగన్నాథరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి 2028- 29 విద్యా సంవత్సరం వరకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ వారి తరపున నిర్వహించబడుతున్న పదవ తరగతి, మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు గాను స్టడీ సెంటర్ ను మంజూరు చేసారన్నారు. బడిలో చేరని, బడిలో చేరి విద్య కొనసాగించకుండా మానివేసిన డ్రాప్అవుట్స్, మరో అవకాశం పొందడానికి (సెకండ్ చాన్స్) కోరుకున్న 15 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేయడానికి అర్హులు అని తెలియజేశారు. మరిన్ని వివరాలకు హెచ్.ఎం.వెంకట జగన్నాథరావు - 95023 81906 లో అన్ని పని దినములలో సంప్రదించవచ్చు అని తెలిపారు.

ట్రాక్టర్-ద్విచక్ర వాహనం ఢీ.. కొమ్మంగి సర్పంచ్ దంపతులకు గాయాలు

విశాలాంధ్ర - చింతపల్లి : ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో కొమ్మంగి సర్పంచ్ పాంగి లక్ష్మి తీవ్రంగా గాయపడ్డ గాయపడ్డారు. భర్త పాంగి గుణ బాబుతో కలిసి పంట పొలానికి వెళ్తున్న లక్ష్మి ని టాక్టర్ ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయమైన సంఘటన శనివారం కొలపరి గ్రామంలో చోటుచేసుకుంది. వైకాపా మండల కన్వీనర్ పాంగి గుణబాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతిరోజు మాదిరిగానే ద్విచక్ర వాహనంపై పంట పొలానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టరు బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే పడిపోవడం జరిగిందని, సంఘటన జరిగిన స్థలం నుంచి హుటాహుటీన గ్రామస్తుల సహాయంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి రావడం జరిగింది అన్నారు. వైద్యాధికారిణి గౌతమ్ ప్రథమ చికిత్స అందించి, తలకు తీవ్రమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా మానవతా మూర్తి మదర్ థెరిస్సా 113వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ప్రేమ నీది ఫౌండేషన్ ఆధ్వర్యంలో 113వ మదర్ దేరిసా జన్మదిన వేడుకలు పెదగంట్యాడ గ్రామం లో ఘనంగా జరిగాయి ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 75వ వార్డు టిడిపి ఉపాధ్యక్షులు పులి రమణారెడ్డి మరియు 74వ వార్డు కార్పొరేటర్ జనసేన పార్టీ దల్లి గోవింద్రెడ్డి విచ్చేసి మదర్ తెరిసా విగ్రహానికి పూల మాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పులి రమణారెడ్డి మరియు దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మదర్ తెరిసా గారు చిన్నతనం నుంచే ఎన్నో సేవలను అవలంబించుకొని మన భారత దేశానికి వచ్చి ఎంతోమంది కుష్టి రోగులకు అనాథలకు ఎనలేని సేవలు అందించారంటూ ప్రేమ నీది ఫౌండేషన్ కూడా అంచలంచలుగా ఎదుగుతూ ఎంతోమంది గాజువాక నియోజక వర్గం లో సహాయం చేస్తూ మరెన్నో సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోందేశి సమహేశ్వర్ రెడ్డి, కోన చిన్నప్పారావు, యేల్లేటి శ్రీనివాస రావు, గంట్యాడ గురుమూర్తి కిలని ముసలయ్య, నీలపు శ్రీనివాస్ రెడ్డి పెంటయ్య రెడ్డి, వై గణేష్ తదితరులు ఘన నివాళులు అర్పించారు.

మదర్ థెరిసా సేవలు వెలకట్టలేనివి : యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి : సమాజానికి మదర్ థెరిసా అందించిన సేవలు వెలకట్టలేనివని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వర్రావు అన్నారు. మదర్ థెరిసా జయంతి సందర్భంగా జీవిఎంసి 94వ వార్డు వైసిపి కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాగేశ్వర్రావు మాట్లాడుతూ 1910లో అల్బేనియా దేశంలో జన్మించిన థెరిసా, అక్కడి నుండి ఇండియా వచ్చి కోల్ కతాలో మిషనరీష్ ఆఫ్ చారిటీని స్థాపించి వేలాదిమంది పేదలకు సేవ చేసారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆమె స్ఫూర్తితోనే పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్నాళ్లు జగన్ పాలన రాష్ట్రానికి అవసరమని నాగేశ్వర్రావు ఆకాంక్షించారు. మదర్ థెరిసాను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజానికి తమవంతు సాయమందించాలని పిలుపునిచ్చారు.

దుంబ్రిగుడ : సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం సేవాభావానికి జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా స్ఫూర్తితోనే సేవా భావ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఏఎంసి డైరెక్టర్, అరకు నియోజక వర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కిరసాని. రామదాసు చెప్పారు. మండల కేంద్రంలో గల బాలికల ఆశ్రమ పాఠశాలలో మదర్ థెరిస్సా 113వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.సునీత ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి పాఠశాలలో గల విద్యార్థినిలకు విద్యా సమగ్రని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామదాసు మాట్లాడుతూ కిరసాని శ్యామసుందర్ సేవ ఆర్గనైజింగ్ నేతృత్వంలో భారతరత్న మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఇక్కడి మండలంలో గల బాలికల ఆశ్రమ పాఠశాలలో కోలు ఉంటూ విద్యానిభ్యసించే విద్యార్థిలకు వివిధ విద్యా సమగ్రని పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మదర్ థెరిస్సా విదేశీరాలైనప్పటికీ భారతదేశాన్ని తన మాతృభూమిగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందని ఆయన కొనియాడారు. మన దేశానికి సేవ భావానికి నిదర్శనంగా నిలిచారని ఆయన చెప్పారు. మదర్ థెరిస్సా సేవలను స్ఫూర్తిగా తీసుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వినూత్న అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన కొనియాడారు. సేవాభావానికి నిదర్శనం నిలిచిన మదర్ థెరిస్సా అడుగుజాడల్లో నడవాలని విద్యార్థినులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది వరలక్ష్మి సునీల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడలో అందత్వ నివారణ ర్యాలీ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఎవికే అప్పారావు ఆధ్వర్యంలో ఇక్కడి వైద్య సిబ్బంది శనివారం 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణము నుంచి దుంబ్రిగుడ లోని ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 25 నుంచి వచ్చే నెల 8 వరకు జరగనున్న కార్యక్రమానికి నేత్రదాతలు సహకారం అందించి విజయవంతం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పీ హెచ్ ఈ ఓ సౌరి మాట్లాడుతూ అన్నింటి దానాల్లో కన్నా నేత్రదానం మహాభాగ్యమని అందులకు నేత్రదానాన్ని అందించి కంటి చూపుకు సహాయ తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. వ్యక్తి మరణాంతరం కుటుంబ సభ్యుల ఒప్పందమేరకు నేత్రదానానికై ఐ బ్యాంకు ప్రతినిధులను ఆశ్రయించి నేత్రదానం చేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామారావు, పీహెచ్ఎన్, హెల్త్ అసిస్టెంట్లు లోవరాజు, కమ్మిడి రవీంద్ర, శెట్టి స్వామి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర వనరులను దోచుకుంటున్న వైసిపి నేతలు

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్రలో వనరులను, భూములను వైసీపీ పెద్దలు దోచుకుంటున్నారని, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. శనివారం ఉదయం మేఘాలయ హొటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధాని పేరు చెప్పి వైసిపి కీలక నేతలు అటు మొదలుపెట్టి భీమిలి, భోగాపురం వరకు తమ దౌర్జన్యాలను భూదందాలను ఏదేచ్ఛగా కొనసాగించారన్నారు. ఉత్తరాంధ్ర పెద్దగా చెప్పుకునే విశారెడ్డి , విశాఖ పరిపాలన రాజధానిగా ప్రకటించిన తర్వాత విశాఖ నగరం నడిబొడ్డులో ఋషికొండలో పర్యాటక స్థలం, దస్పల్లా భూముల్లో అతిపెద్ద భవనాల సముదాయల కబ్జాకు పూను కొన్నారని ఆరోపించారు. విస్సన్నపేట 600 ఎకరాల్లో 10 శాతం వాటా అంటే 60 ఎకరాలు విజయ సాయి రెడ్డి హస్తగతం చేసుకున్నారన్నారు. విస్సన్నపేట భూములు, ప్రభుత్వ భూములు 29 దళిత కుటుంబాలకి 16 ఎకరాల పట్టాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, పది అడుగులు ఉన్న రోడ్డుని ఈరోజున 120 అడుగులకు చేర్చి, కొండను పూర్తిగా తొలిచేశారన్నారు. ప్రభుత్వ భూములు అన్యాయక్రాంతమైతే ఒప్పుకోమని ప్రజావేదికనే కూల్చారని, మరి విస్సన్నపేట భూములు ప్రభుత్వ భూములు కావా అని ప్రశ్నించారు. మీ ఆర్డీవో స్వయంగా ఇచ్చిన నివేదికలో ఏముందని, విశాఖపట్నం ఉత్తరాంధ్రను కేంద్రంగా చేసుకుని వైసిపి నేతలు భూదందాలు కొనసాగిస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఉత్తరాంధ్రలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగినటువంటి భూదందాల మీద ఒక విచారణ చేయలని, సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపి ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్రను, ఉత్తరాంధ్రలో వనరులను ఇష్టారాజ్యంగా తవ్వుకుని పోతుంటే ఉత్తరాంధ్రలో ఎవరు చూస్తూ ఊరుకోం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఇప్పటికైనా ఈ వైసీపీ దుర్మార్గం అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి ఇస్తానంటే భీమిలి బీచ్ నుంచి భోగాపురం వరకు అడిగారని, అక్కడ స్వయంగా సీఎం ఒక 500 ఎకరాలు, అందరూ కలిసి మరో మూడు వేల ఎకరాలు, విజయ సాయి రెడ్డి అతిథి గృహాలు ఆ లైన్ లో పెట్టుకున్నారన్నారని ఆరోపించారు.

పరిశుభ్రత అవగాహనకై నగరంలో హైజీన్ ఒలింపియాడ్ ర్యాలీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : పిల్లల్లో అనారోగ్యాలను నివారించడంలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహనను పెంపొందించే లక్ష్యంతో నగరంలో శుక్రవారం హైజీన్ ఒలింపియాడ్ ర్యాలీనిర్వహించారు. ఈ విలక్షణమైన చొరవ పిల్లలకు పరిశుభ్రత ఆరోగ్య కరమైన అలవాట్ల గురించి తెలుసుకోవడానికి ఒక పరస్పర చర్యా వేదికను అందిస్తుందని రెకిట్ ఉపాధ్యక్షులు గౌరవ్ జైన్ చెప్పారు.తమ ఫ్లాగ్‌షిప్ ప్రచారం డెట్టాల్ బనేగా స్వాస్థ్ ఇండియా ద్వారా భారతదేశంలో అతి పెద్ద పరిశుభ్రత ఒలింపియాడ్ డెట్టాల్ హైజీన్ ఒలింపియాడ్ రెండవ ఎడిషన్‌ను ప్రపంచంలో ప్రముఖ వినియోగదారుల ఆరోగ్యం పరిశుభ్రత సంస్థ రెకిట్ ప్రకటించిందన్నారు.గత సంవత్సరం మొదటిసారిగా ఆరంభించిన డెట్టాల్ హైజీన్ ఒలింపియాడ్ లో భారతదేశం అంతటా 10 మిలియన్ల మంది పిల్లలను చేరుకుని విజయవంతమైన నేపథ్యంలో, తమ మిషన్‌ను విస్తరిస్తున్నమన్నారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో విస్తరించి, 30 మిలియన్ లకు పైగా పిల్లలను చేరు తుందన్నారు. ఈ చొరవ 2500 గురుకులాలు ఇతర మతపరమైన విద్యా పాఠశాలల్లో విద్యార్థులతో పరస్పర చర్చ చేస్తుందని చెప్పారు.

టౌన్ ప్లానింగ్‌లో పలువురు అధికారులకు పదోన్నతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పట్టణ ప్రణాళిక విభాగంలో పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించి వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి డిప్యూటీ డైరెక్టర్ల హెూదా తో పదోన్నతి కల్పించి జీవీఎంసీలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేస్తున్న కే వెంకటేశ్వరరావును విఎంఆర్డీఏకు ప్లానింగ్ ఆఫీసర్ గా బదిలీ చేశారు. మరో అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేస్తున్న కె జయరా%శీ% ను విశాఖపట్నంలో ఉన్న రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ గా నియమించారు. గాజువాక ఏసిపి గా పని చేస్తున్న సంపూర్ణ మహాపాత్రను బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి బదిలీ చేయగా, అనకాపల్లి ఎసిపి గా పనిచేస్తున్న అరుణవల్లి నీ రాజమండ్రి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ గా బదిలీ చేశారు. ఇక జీవీఎంసీలో టిపిఓ లు గా పనిచేస్తున్న శ్రీలక్ష్మి, రామకృష్ణ లకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ హెూదా కల్పిస్తూ పదోన్నతి కల్పించి జీవీఎంసీ లోనే పోస్టింగ్ ఇచ్చారు. వీరితో పాటు మరో ఇద్దరు జీవీఎంసీ కి రానున్నారు. బొబ్బిలిలో పనిచేస్తున్న ఎస్ వెంకటేశ్వరరావు ఎసిపి గా పదోన్నతి కల్పించి జీవీఎంసీలో నియమించగా, నందిగామలో పనిచేస్తున్న ఝాన్సీ రాణి ని ఏసీపీగా పదోన్నతి కల్పించి జీవీఎంసీలో పోస్టింగ్ ఇచ్చారు.

నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర - హుకుంపేట : మండలం తీగలవలస పంచాయతీ కామయ్య పేట గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమారయోదుడు మర్రి కామయ్య మనవడు మర్రి కామరాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కెజిహెచ్ లో చికిత్స పొందిన అనంతరం గ్రామంలో విశ్రాంతి తీసుకుం టున్నారు. విష యం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం శనివారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం, నిత్యావసర సరు కులు అందించారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తీగలవలస పంచా యతీ మాజీ సర్పంచ్ కామేశ్వర రావు, మాజీ ఎంపిటిసి పాంగి కాసులమ్మ,పాంగి సుశీల, టీడీపీ సీనియర్ నేత స్వామి, వార్డ్ మెంబర్ పాడి వేంకటేష్,తెలుగు యువత సురేష్, ఈశ్వర్, త్రినాథ్, కామేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ సర్వేను పక్కాగా నిర్వహించండి

రెవిన్యూ అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్

విశాలాంధ్ర - జీకే విధి : ఓటరు సర్వేను పక్కాగా నిర్వహించాలని, మరణ ధ్రువీ కరణ పత్రం కలిగిన మృతుల ఓట్లను తక్షణమే తొలగించాలని జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొయ్యూరు, జీకేవీధి. చింతపల్లి మండలాలకు చెంది న రెవెన్యూ అధికారులు, బూత్ లెవెల్ అధికారు బీఎల్‌వో) లతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు ప్రతి గృహాన్ని సందర్శించి జాబితా ఆధారంగా ఓటర్ల సమాచారాన్ని సేకరించాలన్నారు. జాబితాలో ఉన్న ఓటర్ల సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు. ఓటరు డోర్ నంబరు, ఫొటో, చిరునామాను పరిశీలించాలన్నారు. అర్హత ఉండి ఓటు హక్కులేని వారిని ఫారం-6తో దరఖాస్తు తీసుకుని ఓటరుగా చేర్పించాలన్నారు. ఒక కుటుంబంలో ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అందరికి ఒకే డోర్ నంబరు నమోదు చేయాలన్నారు. బూత్ పరిధిలో దివ్యాంగులు ఉంటే సదరం ధ్రువీకరణ పత్రాన్ని అప్లోడ్ చేయాలన్నారు. ఫారం-7 ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం ఉంటే మృతుల ఓటర్లను తొలగించాలన్నారు. స్థానికుల సమాచారం ఆధారంగా ఓటర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉంటే యాప్లో వివరాలు నమోదు చేయాలన్నారు. డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించాలన్నారు. ఫారం-8 ద్వారా ఓటర్ల పేర్లు, చిరునామా, ఇతర వివరాలు మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే సరిచేయాలన్నారు. ఓటరు, సర్వేను బీ ఎల్ వోలు సీరియస్ గా తీసుకోవాలన్నారు. సరైన కారణాలు లేకుండా ఒక్క ఓటును కూడా తొలగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు తహసీల్దార్లు లత్సా పాత్రుడు, ఎస్ఎల్‌వి ప్రసాద్, తిరుమలరావు, ఏవో మదుసూదన రావు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

మేట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించే మేట్ (Millennium Aptitude Test -2023) మెరిటోరియస్ స్కాలర్షిప్ నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ఎల్. డేవిడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఫీజు చెల్లించకుండా నిర్వహించే టెస్ట్ స్కాలర్ షిప్ రూ.50 లక్షలు విలువ చేస్తాయని వివరించారు.దీనిలో భాగంగానే మొదటి ప్రైజ్ రూ.50వేలతో పాటు టాప్ 5 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 50 శాతం రాయితీ పాటు ట్యాబ్, లాప్ టాప్, మొబైల్స్ అందజేస్తామని చెప్పారు. అదేవిధంగా 6 నుంచి 500 ర్యాంకులు సాధించిన వారికి 35 శాతం కోర్సు ఫీజులు రాయితీ ఇస్తామన్నారు.501 నుంచి 1000 ర్యాంకులు సాధించిన వారికి 25 శాతం రాయితీ కల్పిస్తానని వివరించారు. ఈ స్కాలర్ షిప్స్ కోసం బి.టెక్,ఎం.టెక్, ఎం.సి.ఏ,డిప్లొమా, డిగ్రీ చదువుతున్న వారితో పాటు 2022-2023 పాస్ అవుట్ అయిన విద్యార్థులు %ఎఫ్.ఎఱశ్రీశ్రీవఱఱఱబఎంశీట్-ంశీశ్రీ.ఎశీఎ% లో రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ వరీక్ష ప్రతి ఆదివారం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో నిర్వహిస్తామని, మిగిలిన రోజుల్లో అయా కాలేజీల్లో నిర్వహిస్తామని డేవిడ్ తెలిపారు. ఇతర వివరాలకు 9248753099,9133906555, 9247866222 నంబర్లల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హెచ్.అర్ బి.రమ్యశ్రీ,మార్కెటింగ్ మేనేజర్ ఎం.శివ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాసరి అచ్యుతరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశాఖజిల్లా రూలర్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు దాసరి అచ్యుతారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చీడికాడ మండలం అప్పలరాజు పురం గ్రామంలో ఉన్న శ్రీలలితా దేవి వృద్ధాశ్రమం నందు ఉన్న వృద్ధులకు ఒక పూట ఆహారాన్ని అందించారు. అంతేకాకుండా బిస్కెట్స్ పండ్లు వఅద్దులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యదర్శి గోవిందరావును సన్మానించిన ఎమ్మెల్యే గణేష్

విశాలాంధ్ర - మాకవరపాలెం : వైసిపి జిల్లా కార్యదర్శిగా నియమితులైన బడ్డు గోవిందరావును నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ శనివారం సన్మానించారు. మాకవరపాలెం మండలం చామంతిపురం సర్పంచ్ గోవిందరావుకు రెండోసారి జిల్లా కార్యదర్శిగా పార్టీ నియమించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు వాసు, నాయకులు భద్రాచలం, పిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మధర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవర పాలెం మండలం తామరం గ్రామంలో శనివారం మధర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద గల మధర్ థెరిస్సా విగ్రహానికి తూర్పుకాపు సంఘం మండల అధ్యక్షులు హరిబాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మధర్ థెరిస్సా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్, వైసిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - భీమిలి : మండలం లక్ష్మీపురం పంచాయతీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికైన ఎన్నికైన లక్షబుక్తా జగదీశ్వరరావు ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో జడ్పిటిసి చైర్మన్ గాడు వెంకటప్పదు,వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు సర్పంచ్ వెంకట్ నారాయణ, వైసీపీ నాయకులు ,గాడు తాత, నాయుడు కనకల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జగదీశ్వరరావు మాట్లాడుతూ మాకు ఎంత చక్కటి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ ప్రమాణస్వీకారంలో వైసీపీ నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

3వ డివిజన్‌లో ఓటరు చేతన మహా అభియాన్

విశాలాంధ్ర - తగరపువలస : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు మేరకు ఓటరు చేతన మహా అభియాన్ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గం మూడో డివిజన్ లో ఓటర్లను ఓట్లు పై అవగాహన కల్పించడం జరిగిందని నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓటరు జాబితాలో అవకతవకలు గూర్చి తెలియజేసి వారి ఫిర్యాదులు మేరకు స్థానిక బీఎల్వో తో మాట్లాడి ఓట్లు జాబితాలోని సమస్యలు లేకుండా చూడాలని అన్నారు ఓటరు చేతన మహా అభియాన్ సభ్యులు వాసుపల్లి శ్రీహరి, బండారు అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కథక్ నృత్యాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సాంస్కృతిక కథక్ విద్యాలయం ఆధ్వర్యంలో పంచవర్ష ఉత్సవంలో భాగంగా మద్దిలపాలెం కళాభారతిలో శనివారం సాయంత్రం డాక్టర్ క్రిత కరుణి సారథ్యంలో శిక్షణ పొందిన నిర్వహించిన నుత్యాలు ఎంతో మందిని ఆకట్టుకున్నాయి. గురు ఆశీస్సులతో గుజరాతి డాన్స్, మేఘన, గాయత్రి, శృతి, వర్షిని నృత్యం అనేక మందిని ఆకట్టుకున్నాయి. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వెంకట రామారావు మాట్లాడుతూ డాక్టర్ క్రిత విశాఖపట్నం లో కథక్ డాన్స్ ఉందని నిరూపించారన్నారు. 100 మంది విద్యార్థులు అద్భుతంగా కథక్ డాన్స్ వేశారని కొనియాడారు. ప్రతి పండగలో సాంస్కృతిక కథక్ విద్యాలయం పాల్గొనడం ఆనందదాయకమన్నారు.

పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు కరవు : గండేరు చిన్నసత్యం

విశాలాంధ్ర - హుకుంపేట : వైఎస్అర్ సిపి పార్టి కోసం కష్ట పడి పనిచేసిన నేతలకు గుర్తింపు లేనప్పుడు పార్టీ కోసం పని చేసిన ప్రయోజనం సూ న్యమని వైసిపి సీనియర్ నాయకు డు గండేరు చిన్నసత్యం ఆవేదన వ్య క్తం చేశారు. జిల్లాలో ఎన్నుకోబడిన నాయకులు అల్లూరి జిల్లా వైసిపి పా ర్టీ ఉపాధ్యక్షులు పాంగి, సింహచ లం, జిల్లా ఎడ్యుకేట్ మెంబర్స్ గా శోభ, ధర్మయ్యదొర, గేమిలి, పుష్పలతలను అభినందన సభ మండల కేంద్రంలోని తమ పార్టీ కార్యాల యం వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య విభాగం అధ్యక్షులు శ్యాముల్, ఎంపిపి కూ దా రాజుబాబు, మండల సినియ ర్ నేత గండేరు చిన్నసత్యం పార్టీ నేత లు కలిసి ఎన్నుకో బడిన నాయకు లకు పూళ మాలలు వేసి దుస్సాల్వా కప్పి సత్కరించారు. అనంతరం చిన్నసత్యం మాట్లాడుతూ ప్రభు త్వం అధికా రంలోకి తీసుకు రావట నికి పార్టీ నేతలు ఎంతో శ్రమించి పని చేసిన కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదని దీనివలన గిరి గ్రామంలో అభివృద్ధి చేయలేమని అరుకు, పాడేరు ఎమ్మె ల్యేలు శంకుస్తాపనలు చేసిన వాటి కంటే టిడిపి హయాంలో భారి బిడ్జిలు అభివృద్ధి వనులు చేసారని ఆయన తెలిపారు. జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఓ%శీ%టుబు శ్యాముల్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంతోనే అన్నేక సంక్షేమ అభివృద్ధి జరుగు తుందని పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి అన్నేక పదవులు అనుభవి స్తున్నమని ఆయన అన్నారు. ఎంపి పి కూడా రాజుబాబు మాట్లాడుతూ తమ పార్టీ నేతలు ప్రతి ఒక్కరు సమిష్టంగా పనియక పోవటంతోనే శోభకో ట పంచాయితీ ఉప ఎన్నికలకు ఓటమిపాలయ మని, టిడిపి నేత లు బారి సంఖ్యలో పార్టీ నేతలు మాజీ మంతి శ్రావణ్ ,ఎస్టీ కమిషన్ సభ్యుడు అబ్రహం. డబ్బులతో ఓట్లు కొను గోలు చేశారని ఆరోపిం చారు.అలాగే ఎంపీపి బలప రిచిన అభ్యర్థిని ఓటమి చేయలని తమ సొంత పార్టీ నేతలచేత తప్పుడు ప్రచారం చేసారని దానివలన వరాజ యం పాలయమని అన్నా రు.ఇకపై న పార్టి నాయకులతో ఎటువంటి సమస్య లు ఉన్న వచ్చే ఎన్నికలకు విజయం సాధించి దిశగా అందర్నీ కలుపుకొని పోయి మరింత పదవు లు పొందే విధంగా కృషిచేయలని పిలుపు నిచ్చారు.జిల్లా నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు సింహచలం మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసినందుకు ఆరుకు ఎమ్మెల్యే పాల్గుణ. పాడేరు ఎమ్మెల్యే బాగ్య లక్ష్మి, మండల ఎంపిపి కూడారాజు బాబు, జెడ్పిటిసి మత్యలింగం, మరి యు మండల నాయకులు నన్ను గుర్తించి పదవి ఇవ్వటం తో చాలా సంతోసంగా ఉందని తెలిపారు. పార్టీ తనకు ఇచ్చిన వదవికు కష్ట పడి చేసిపార్టీ బలోపేతం చేయు టానికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా య సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, మండల సిఎస్ సి ఇన్చార్జి రామకృష్ణ, మండల అధ్య క్షులు కొండబాబు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంతో పోటి కాదు పక్కనోడితో పోటి పడలేం : ఆదివాసి జెఎసి

విశాలాంధ్ర - సీలేరు : మీరు చేసే పనుల వల్ల గిరిజనులు ప్రపంచంతో పోటి కాదు వక్కనోడితో పోటి పడలేమని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, జిల్లా కన్వీనర్ రామ రావుదొర సిఎం జగన్‌ను ఉద్దేశించి వాఖ్యానించారు. శనివారం వారు మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగిస్తూ గిరిజనులు ప్రపంచంతో పోటీ పడతారనడంతో ఆదివాసి జెఏసి ప్రతి స్పందిస్తూ జగన్ ప్రభుత్వం ఆదివాసీల హక్కులు, చట్టాలకు వ్యతిరేఖంగా తీసుకొనే నిర్ణయాల వల్ల ప్రపంచంతో కాదు, పక్కవోడితో(బోయవాల్మీకి) పోటీ పడడం కష్టమౌతుందన్నారు. బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని అసెంబ్లీలో చేసిన తీర్మాణం ఆదివాసీలకు ఎంతో నష్టం జరుగుతుందని, జిఒ 3 రద్దు తర్వాత ఆదివాసీలకు ఉద్యోగాలే లేని పరిస్థితి, పీసా చట్టానికి వ్యతిరేకంగా హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకోవడం ఇలా ఆదివాసీల హక్కులు, చట్టాలు కాలరాస్తూ డిప్యూటి వార్డెన్‌కు ఉన్న స్వేచ్ఛ కూడా లేని డిప్యూటి సియం ఇవ్వడం వల్ల ఉపయోగమేంటని ప్రశ్నించారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీ హక్కులు, చట్టాలు సక్రమంగా అమలు చేస్తే ప్రపంచంతో పోటి కాదు జయించినట్లేనని వారన్నారు.

రాయితీ విత్తనాలతో అధిక దిగుబడి సాధించండి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం 90% రాయితీ ద్వారా పంపిణీ చేస్తున్న రాజ్మ విత్తనాలను అందిపుచ్చుకున్న గిరిజన వ్యవసాయ సాగు రైతులు అధిక దిగుబడిని సాధించి తద్వారా ఆర్థిక పురోగతిని సాధించాలని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, కంద్రుం గ్రామపంచాయతీ సర్పంచ్ కిముదు హరి గిరిజన వ్యవసాయ సాగు రైతులకు సూచించారు. పంచాయతీ కేంద్రం కంద్రుం లోని శనివారం రాయితీ రాజ్మ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన వ్యవసాయ సాగు రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ద్వారా వివిధ రకాల సాగు పంట విత్తనాలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ తరుణంలో మండల స్థాయి ఆ శాఖ అధికారుల ద్వారా పొందగోరుతున్న గిరిజన వ్యవసాయ రైతులు ఆయా విత్తనాల ద్వారా పంట సాగు బడుల్లో అధిక దిగుబడులను సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అలాగే వ్యవసాయ సాగుల్లో వ్యవసాయ శాఖ అధికారులు అందించే మెలకువలను ప్రతి ఒక్కరు పాటించినప్పుడే అధిక దిగుబడులను సాధించగలరన్నారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, వ్యవసాయ శాఖ హార్టికల్చర్ అసిస్టెంట్ ఏ పురుషోత్తం, పంచాయతీ వార్డు సభ్యులు పాంగి శోభన్ బాబు, ఎం ముద్దుల కృష్ణ, తాగి లచ్చన్న, జే బలరాం, జే శ్రీనివాసరావు, పంచాయితీ వాలంటీర్లు గిరిజనులు పాల్గొన్నారు.

ఏసీఏ ప్లాటినం వేడుకలకు బిసిసిఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ రాక

- యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే ఏపీఎల్

-ఎసిఎ కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - విశాఖ : ఏపీఎల్, ఎసిఎ ప్లాటినం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు, 83 వరల్డ్ హీరోలు రానున్నట్లు ఎసిఎ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఏసీఏ అధ్యక్షులు పి. శరత్ చంద్రా రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలోని యువ క్రికెటర్లలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారి గొప్ప అవకాశం కల్పించాలనే నిర్వహించామన్నారు. ఆదివారం వైజాగ్ లోని డాక్టర్ వైయస్సార్ ఎసి విడిసి స్టేడియంలో జరగనున్న ఏపీఎల్ ఫైనల్ కు మాజీ ఇండియా టెస్ట్ కెప్టెన్, బిసిసిఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ కృష్ణమా చారి శ్రీకాంత్, అదేవిధంగా గౌరవ అతిథిగా మాజీ ఇండియా క్రికెటర్, ఇండియా నేషనల్ క్రికెట్ కోచ్ మదన్ లాల్ హాజరవుతారని వెల్లడించారు. ఏపీఎల్ ఫైనల్ మ్యాచ్ ను చూసేందుకు ఐపిఎల్ టీం స్కౌట్స్ వచ్చారని, దీంతో యువ క్రీడాకారులకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఏసీఏ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా బిసిసిఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, గౌరవ అతిథిగా మాజీ ఇండియన్ క్రికెటర్, ఇండియా నేషనల్ క్రికెట్ కోచ్ మదన్ లాల్ హాజరు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మెన్, ఉమెన్ రంజీ ప్లేయర్లు, కెప్టెన్లు, ఏసీఏ సిబ్బందితో ఆయన 600 మంది ఎసిఎ సిబ్బంది తదితరులతో ఆయన ఇంటరాక్ట్ అవుతారని వెల్లడించారు. స్టేడియం ప్రాంగణంలో ఎసిఎ మాజీ కార్యదర్శి శ్రీ ఎన్. వెంకట రావ్ గారి పేరిట స్టాండ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని చెప్పి స్ఫూర్తినిచ్చిన ప్రపంచ మాతృమూర్తి మధర్ థెరిస్సా జయంతి నిరుపేదలకు, అభాగ్యులకు సైతం జన్మదినమేనని చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యుడు దూనబోయిన రమణ అన్నారు. మదర్ థెరిస్సా జన్మదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్ లో తల్లితండ్రులు లేని విద్యార్థులకు మదర్ థెరిస్సా చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థులకు మిఠాయిలు, బిస్కట్స్ పంచి మదర్ థెరిస్సా జయంతి వేడుకలను చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ దేశం కానీ దేశం నుంచి వచ్చి నిరుపేదలు అభాగ్యుల పాలిట అమ్మగా మదర్ థెరిస్సా అందించిన సేవ అమోఘం అన్నారు. అటువంటి మాతృమూర్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ట్రస్ట్ సభ్యులు ఈరెల్లి రాజేష్, ఇందుగ శేఖర్, ఇమ్మంది మోదగిరి, గుత్తుల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

తాళి కట్టిన భర్త కసాయిగా మారి భార్యపై హత్యయత్నం

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో కొత్తపెంట గ్రామానికి చెందిన మునబర్తి నాగేశ్వరరావు కుమార్తె అయిన చుక్క సునితను (31)సం ఆమె భర్త కాలయముడులా మారి కత్తితో పొడిచి చంపే ప్రయత్నం శుక్రవారం చేసాడు.కొత్తపెంట గ్రామానికి చెందిన సునితతో వంద్రపాలెం గ్రామానికి చెందిన చుక్క ప్రకాష్ తో వివాహం జరిగి 14సం,అయ్యింది వీరికి ఇద్దరి ఆడపిల్లలు ఉన్నారు.సునిత భర్త గత కొద్ది కాలంగా విపిరింతంగా తాగుడుకు బానిసై సునితను,తల్లి తండ్రులను పిల్లలను చిత్రహింసలకు గురిచేయడం తో బాధితురాలు పిల్లలను తీసుకొని పుట్టింటికి వచ్చేసింది.శుక్రవారం కొత్తపెంట సునిత దగ్గరకు వచ్చి తాగటానికి మంచినీళ్ళు అడిగాడు తెచ్చి ఇవ్వగా ముందు ఆలోచనతో జేబులో కత్తి పెట్టుకొని వచ్చాడు వెంటనే జేబులో ఉన్న కత్తితో సునిత మెడపై బలంగా పొడిచి పారిపోయాడు.రక్త మడుగులో ఉన్న ఆమెను 108 వాహనం లో కోటపాడు ప్రభుత్వ ఆసువత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజి హెచ్ కు తరలించారు.విషయం దేవరాపల్లి పోలీసు స్టేషన్ యస్సై సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గాయపరిచిన కత్తిని,రక్త నమూనాలను స్వీకరించి బాధితురాలు తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

ప్రసవాలు ఎక్కువ శాతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో జరిగే ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ప్రభుత్వ ఆసు పత్రులలోనే జరగాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి వైద్యాధికారులను ఆదే శించారు. శనివారం కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆరోగ్యశ్రీ కేసులు కూడా ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రు లలోనే చికిత్స చేయాలన్నారు. కష్టతరమైన కాన్పుకు అవకాశం ఉండే గర్భవతులను ముందుగానే ఆసుపత్రులకు తీసుకురావాలన్నారు. అదేవిధంగా స్టాఫ్ నర్స్ ఆశ కార్యకర్తలు వారికి ముందస్తు చికిత్సలను గురించి ముందస్తు జాగ్రత్తలను గూర్చి పూర్తి అవగాహన కలిగించాలన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండే సుఖప్రసవాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తగిన చికిత్స పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. డాక్టర్లు వైద్య సిబ్బంది గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. హేమంత్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రవణ కుమార్, అనకాపల్లి, నర్సీపట్నం జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, చోడవరం, నక్కపల్లి, మాడుగుల, ఎలమంచిలి, కోటవురట్ల, కె. కోటపాడు ప్రాంతీయ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహన

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశాన్ని డెంగ్యూ రహితంగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ హెూమ్ కేర్ సనత్ పులిక్కల్ తెలిపారు. 'మేకింగ్ ఇండియా డెంగ్యూ ఫ్రీ' క్యాంపెయిన్లో భాగంగా పెదవాల్తేరులోని కేడీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం దోమకాటుపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో డెంగ్యూ కలిగించే దోమల నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఓడోమస్ దోమల నివారణ క్రీములను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిక్కల్ మాట్లాడుతూ ఇండియాలో అత్యధిక మంది ఇష్టపడే దోమల నివారణ బ్రాండ్ ఓడోమస్ బ్రాండ్ అన్నారు. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులను కవర్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషణ్, డాబర్ ఇండియా లిమిటెడ్ హెూమ్ కేర్ కేటగిరీ హెడ్ సంతోష్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.